UTF
# ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: **27677242** Fax No: **27650366** **email: aputf2000@yahoo.com**

**ప్రచురణార్థం** తేది: 25.10.2011

# మున్సిపల్ టీచర్ల అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు
## ఉత్తర్వులు విడుదల - యుటియఫ్ హర్షం
### ఆర్థిక లాభం ఏప్రిల్ 2009 నుండి అనుమతించాలి - యుటియఫ్ డిమాండ్

మున్సిపల్ పాఠశాలలలో పని చేస్తున్న టీచర్లకు వారి అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ జి.ఓ.నం. 488, తేదీ.25.10.2011 జారీ అయినట్లు **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)** అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. అయితే ఆర్థిక లాభం ఫిబ్రవరి 2011 నుంచి అనుమతించడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

### ఆర్థిక లాభం ఏప్రిల్ 2009 నుంచి ఇవ్వాల్సిందే ! - యుటియఫ్ డిమాండ్

అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లపై ఆర్థిక లాభం మున్సిపల్ టీచర్లకు కూడ ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో సమానంగా ఏప్రిల్ 2009 నుంచి వర్తింప చేయాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. ఫిబ్రవరి 2011 నుంచి ఇవ్వడం వలన మున్సిపల్ ఉపాధ్యాయులు 22 నెలలు ఆర్థిక లాభాన్ని నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని అప్రెంటిస్ టీచర్లందరికీ ఒకే విధమైన సర్వీసు నిబంధనలు వర్తిస్తున్న సందర్భంగా 2009లో జారీ చేయబడిన జి.ఓ.నం.2 ద్వారానే మున్సిపల్ టీచర్లకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు ఆర్థిక లాభం అనుమతించాల్సిందిపోయి ఫిబ్రవరి 2011 నుంచి అనుమతిస్తామనడం అన్యాయమని యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి